సాక్షి విశాఖపట్నం

ఆదివారం । 7 । ఏప్రిల్ । 2024



ఇంటిగ్రేషన్ సామర్థ్యం పెంపు

ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ అడ్వైజర్ – మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీసెస్ సమన్వయ సమావేశం శనివారం జరిగింది. IIలో



అప్పన్న కల్యాణోత్సవాలు

శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి వార్షిక కల్యాణ మహోత్సవాలను ఈ నెల 18 నుంచి నిర్వహిస్తున్నట్లు ఈవో తెలిపారు. IIలో



పేదింట్లో కల్యాణమస్తు

వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీతోఫా పథకాలతో ఈ ఐదేళ్లకాలంలో నవ జంటలకు ప్రభుత్వం నజరానా అందించింది. IIలో

న్యూస్‌రీల్

మత్స్యకారులకు పరామర్శ

మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు మేయర్ సూచన



మత్స్యకారులను పరామర్శిస్తున్న మేయర్ హరి వెంకట కుమారి, కోలా గురువులు

మహారాణిపేట: నడి సంద్రంలో బోటు తగలబడిపోయిన ఘటనలో గాయపడి కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న మత్స్యకారులను శనివారం మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కోలాగురువులు పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి అందిస్తున్న చికిత్స గురించి తెలుసుకున్నారు. గాయపడ్డ 9 మంది మత్స్యకారులు చికిత్స అందిస్తున్నామని వైద్యులు వివరించారు. తీవ్రంగా గాయపడ్డ శ్రీనుకు మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు మేయర్ సూచించారు.

ఎన్నికలకు ముందస్తు ఏర్పాట్లు



పాల్గొన్న కలెక్టర్ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ తదితరులు

మహారాణిపేట: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అవసరమైన ముందస్తు ఏర్పాట్లను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. విజయవాడలోని ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి పెండింగ్ ఫారాలు, సీజర్స్, ఎంసీసీ అతిక్రమణ, సీ–విజిల్, పోలింగ్ స్టేషన్ల మ్యాపింగ్ తదితర అంశాలపై శనివారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ఎ.మల్లికార్జున, ఎంసీసీ జిల్లా నోడల్ అధికారి, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ, జీవీఎంసీ అదనపు కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, డీఆర్వో కె.మోహన్ కుమార్, రిటర్నింగ్ అధికారులు డి.హుస్సేన్ సాహెబ్, ఎస్.భాస్కరరెడ్డి, పి.శేష శైలజ, డి.లక్ష్మారెడ్డి, డి.అఖిల, టి.సీతారామమూర్తి పాల్గొన్నారు.

కేకేలైన్‌లో డీఆర్ఎం తనిఖీలు



కె.కె.లైన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్

తాటిచెట్లపాలెం: వాల్తేర్ డివిజన్ డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ శనివారం కె.కె.లైన్‌లో భద్రత తనిఖీలు నిర్వహించారు. కీలకమైన ఈ కె.కె.లైన్‌లో అత్యధిక భద్రత ప్రమాణాలు పాటిస్తూ.. అన్ని విధాలా సిబ్బందిని అప్రమత్తం చేశారు. ముందుగా ఆయన అరకు రైల్వేస్టేషన్‌లో ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్ డిపో, ట్రాక్షన్ సబ్ స్టేషన్ నిర్వహణను పరిశీలించారు. సిమిలిగుడ–అరకు సెక్షన్‌లో లెవల్ క్రాసింగ్ కె.కె.22 వద్ద సేఫ్టీ ఆడిట్ నిర్వహించారు. అనంతరం అరకులోని ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో సిబ్బంది, అధికారులతో డీఆర్ఎం ముఖాముఖి నిర్వహించారు. అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. ఆయన వెంట వాల్తేర్ డివిజన్ అధికారులు ఉన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం



మాట్లాడుతున్న సీపీ రవిశంకర్

అల్లిపురం: సమాజం సాంకేతికంగా ఎంతో అభివృద్ధి సాధిస్తుందో.. సైబర్ నేరాలు కూడా అంతే వేగంగా జరుగుతున్నాయని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ అన్నారు. పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీస్ సిబ్బందికి రెండు రోజుల సైబర్ క్రైం వర్క్‌షాపును శనివారం ఆయన ప్రారంభించారు. సైబర్ నేరాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు అవలంబించాల్సిన పద్ధతులను వివరించారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్ల నుంచి 90 మందికి పైగా సిబ్బందిని ఎంపిక చేసి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. సీడీఆర్, ఐపీడీఆర్, టవర్ డంప్ అనాలసిస్, సోషల్ మీడియా ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్, బేసిక్ నాలెడ్జ్ ఆన్ పోలీస్ సైబర్ క్రైం, ఎన్‌సీఆర్‌పీ పోర్టల్ తదితర సాంకేతిక అంశాలపై శిక్షణ ఇచ్చారు. డీసీపీలు, ఏసీపీలు, సిబ్బంది పాల్గొన్నారు.

నకిలీ ఓట్లతో టీడీపీ చౌరబాటు



- 2019 మాదిరిగా బోగస్ ఓట్లపై ఆధారపడుతున్న టీడీపీ
- తుది జాబితా తర్వాత ఫారం–6 ఓట్లను నమోదు చేస్తున్న పచ్చనేతలు
- ఇప్పటికే అన్ని నియోజకవర్గాల్లోనూ వేల సంఖ్యలో నమోదు
- తప్పుడు దరఖాస్తులను ఏరిపారేస్తున్న జిల్లా ఎన్నికల అధికారులు
- 59 వేల దరఖాస్తుల్లో ఇప్పటికే 10,233 ఫారం–6ల తిరస్కరణ
- విశాఖ తూర్పులో అత్యధికంగా 3,330 తప్పుడు దరఖాస్తుల గుర్తింపు

సాక్షి, విశాఖపట్నం : ఎన్నికల నోటిఫికేషన్ దగ్గర పడే కొద్దీ టీడీపీ నేతల వెన్నులో వణుకు పుడుతోంది. ఓటమి భయంతో అడ్డదారులు తొక్కుతున్నారు. ఇబ్బడి ముబ్బడిగా దొంగ ఓట్ల నమోదుకు తెరతీస్తున్నారు. 2019 ఎన్నికల మాదిరిగానే ఆన్‌లైన్ పేరుతో నకిలీ ఓట్లతో పచ్చనేతలు చేస్తున్న బండారాలు క్షేత్రస్థాయి పరిశీలనలో బట్టబయలవుతున్నాయి. ఈ సారి కూడా విశాఖ తూర్పులోనే అత్యధికంగా బోగస్ ఓట్లు నమోదు చేస్తున్నారు. ఎన్నికల్లో ఎలాంటి దొంగ ఓట్లకు ఆస్కారం లేకుండా.. పారదర్శకంగా వ్యవహరిస్తూ డూప్లికేట్ ఓటు లేకుండా ప్రభుత్వంతో పాటు ఎన్నికల కమిషన్ చర్యలకు ఉపక్రమించింది. ఈ నేపథ్యంలోనే వలస వెళ్లిపోయిన వారి ఓట్లు, మృతి చెందిన వారి ఓట్లు, డూప్లికేట్ ఓట్లను తొలగించి తుది ముసాయిదాను జనవరి 22న ప్రచురించింది. అయితే ఏప్రిల్ 15 వరకూ ఓటు నమోదుకు అవకాశం ఉండటంతో ఇదే అదనుగా టీడీపీ నేతలు నకిలీ ఓట్లతో చౌరబడేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లలో ఫారం–6 ద్వారా కొత్త ఓట్లను నమోదు కార్యక్రమాన్ని అడ్డం పెట్టుకొని అడ్డదారులు తొక్కుతున్నారు.

ఈ సారీ.. తూర్పులోనే అత్యధికం

గత ఎన్నికల మాదిరిగానే.. ఇప్పుడూ విశాఖ తూర్పులోనే అత్యధికంగా కొత్త ఓట్లు నమోదవుతున్నాయి. గత సార్వత్రిక ఎన్నికల ముందు 2019 జనవరి 11న ఎన్నికల కమిషన్ ఓటరు జాబితాను ప్రచురించింది. ఆ తర్వాత ఓటరు నమోదు, చిరునామాల మార్పులకు అవకాశం కల్పించింది. ఈ నేపథ్యంలో 25 మార్చి 2019న తుది ఎన్నికల ఓటరు జాబితాను ప్రచురించింది. ఈ 73 రోజుల కాల వ్యవధిలో తూర్పు నియోజకవర్గంలో ఏకంగా 40,300 మంది అదనపు ఓటర్లు చేరారు. సాధారణంగా ఎలక్టోరల్, జనాభా నిష్పత్తి ప్రకారం చూస్తే.. ప్రతి 1000 మంది జనాభాలో 735 మంది ఓటర్లు ఉంటారు. కానీ.. ఈ 73 రోజుల్లో ప్రతి 1000 మందిలో 851 మంది ఓటర్లుగా నమోదయ్యారు. ఈసారి కూడా తూర్పు నియోజకవర్గంలో 14,846 మంది కొత్త ఓటర్లను నమోదు చేయించారు. అదేవిధంగా గంటా శ్రీనివాసరావుకు టికెట్ ఇచ్చిన తర్వాత కూడా భీమిలిలో ఫారం–6 నమోదు కార్యక్రమాలు పెద్ద ఎత్తున మొదలయ్యాయి. ఉత్తరం, గాజువాకలోనూ టీడీపీ నేతలు అదే ఫార్ములా వాడుతున్నారు.

నియోజకవర్గం	ఫారం–6 దరఖాస్తులు	ఫారం–6 తిరస్కరణ	ఫారం–7 దరఖాస్తులు	ఫారం–7 తిరస్కరణ	ఫారం–8 దరఖాస్తులు	ఫారం–8 తిరస్కరణ
భీమిలి	8133	948	1843	142	4075	268
విశాఖ తూర్పు	14846	3330	4695	265	5863	651
విశాఖ దక్షిణం	5756	501	1328	172	1559	196
విశాఖ ఉత్తరం	10821	2010	2771	306	3794	617
విశాఖ పశ్చిమం	5873	1226	1360	167	1915	322
గాజువాక	8099	1580	2882	205	3720	392
పెందుర్తి	6265	638	1660	201	3494	277
మొత్తం	59861	10223	16539	1458	24460	2723

పరిశీలనలో బట్టబయలు

2019 ఎన్నికలకు ముందు నమోదు చేసిన 40,300 అనుమానాస్పద ఓట్లను ఈ మధ్య కాలంలో నిర్వహించిన వెరిఫికేషన్‌లో గుర్తించిన ఎన్నికల సిబ్బంది వడపోత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో డూప్లికేట్ ఓట్లుగా ఉన్న 13,085, మరణించిన వారి ఓట్లుగా ఉన్న 1226, విశాఖ తూర్పు నుంచి వలస వెళ్లినట్లుగా గుర్తించిన 17,769 ఓట్లు.. మొత్తంగా 32,080 ఓట్లను తొలగించేశారు. ఇలా.. 2019లో తాము నమోదు చేసిన దొంగ ఓట్లు తొలగించడాన్ని ఓర్వలేకపోతున్న టీడీపీ నేతలు.. 2024 ఎన్నికల్లో ఓటమి ఖాయమని భయపడి.. ఆ ఓట్లు తిరిగి చేర్చేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. బిహారీల పేరుతో వెలగపూడి సహా ఇతర టీడీపీ నేతలు ఫారం–6 దరఖాస్తు చేస్తున్నారు. ప్రతి ఫారం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తుంటే.. నేతల నిజాలు బట్టబయలవుతున్నాయి. చాలా వరకూ ఫేక్ అడ్రస్‌లతో ఓట్లు నమోదు చేసినట్లు స్పష్టమైంది. ఈ ఫేక్ ఓట్ల తిరస్కరణ విషయంలోనూ విశాఖ తూర్పే మొదటి స్థానంలో ఉండటం విశేషం. ఇక్కడ ఏకంగా.. 3,330 ఫారం–6 దరఖాస్తులు తిరస్కరించారు. అదేవిధంగా ఓట్ల తొలగింపునకు సంబంధించిన ఫారం–7, చిరునామా, పోలింగ్ బూత్ మార్పు చేసేందుకు దరఖాస్తు చేసుకునే ఫారం–8 విషయంలోనూ అదే రీతిలో వ్యవహరిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులు ఉంటే.. వారి ఓట్లు తొలగించేందుకు వారికి తెలియకుండా.. ఫారం–7 పెట్టేస్తుండటంతో చర్చనీయాంశమవుతోంది. అధికారులు వెరిఫికేషన్ కోసం వెళ్తుంటే.. తాము దరఖాస్తు చేసుకోలేదని చెబుతుండటంతో కంగుతింటున్నారు. అంటే ఓటమి నుంచి తప్పించుకోవడానికి ఏ స్థాయిలో బోగస్ ఓట్ల నమోదుకు టీడీపీ నేతలు పాల్పడుతున్నారో అర్థమవుతోంది.

రౌడీలు రాజ్యాలు ఏలుదామని వచ్చారు

- సీఎం రమేష్ లాంటి నాయకులు మనకు అవసరమా?
- రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి



విశాఖ విమానాశ్రయంలో స్వాగతం పలుకుతున్న పార్టీ నేతలు

గోపాలపట్నం: రౌడీలు రాజ్యాలు ఏలుదామని వచ్చారు.. అలాంటి నాయకులు మనకు అవసరమా అని రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసి తొలి సారిగా విశాఖ వచ్చిన ఆయనకు విమానాశ్రయంలో పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. చోడవరంలో సీఎం రమేష్ రౌడీయిజం చూపించారని విమర్శించారు. అధికారులపై దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. విధులు నిర్వహించే అధికారులను, ఓటర్లను భయభ్రాంతులకు గురి చేయడం దారుణమన్నారు. ఈ విధమైన నాయకులు మన ప్రాంతానికి కావాలా అని ప్రశ్నించారు. ఇలాంటి వ్యక్తులు నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయాన్ని ఎన్నికల కమిషనర్ ఫిర్యాదు చేస్తామని తెలిపారు. రాజ్యసభలో టీడీపీ చిరునామా గల్లంతైందని ఆయన ఎద్దేవా చేశారు. విమానాశ్రయంలో సుబ్బారెడ్డికి వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి,ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు, వీఎంఆర్డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి, డిప్యూటీ మేయర్ సతీష్, మాజీ ఎమ్మెల్యే చింతపూడి వెంకటరామయ్య, ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాస్, ద్రోణంరాజు శ్రీవత్సవ్, యువజన విభాగం అధ్యక్షుడు అల్ల శివగణేష్, ఫరూఖీ, దామా సుబ్బారావు, పీలా వెంకటలక్ష్మి, కిరణ్, నాగేంద్ర స్వాగతం పలికారు.

ముగిసిన పింఛన్ల పంపిణీ

- దాదాపు 99 శాతం మందికి నగదు అందజేత
- పింఛన్‌దారులకు ఇబ్బందుల్లేకుండా ప్రభుత్వం చర్యలు

సామాజిక పింఛన్ల పంపిణీ ఇలా..

జిల్లా	పింఛనర్లు	పంపిణీ	శాతం
విశాఖపట్నం	1,65,432	1,63,553	98.86
అనకాపల్లి	2,66,208	2,63,232	98.88
అల్లూరి	1,27,894	1,26,573	98.97



పింఛన్లు అందజేస్తున్న సచివాలయ సిబ్బంది

సాక్షి, విశాఖపట్నం: పింఛన్‌దారులకు పింఛన్ సొమ్ము అందకుండా చంద్రబాబు వేసిన ఎత్తులు ఫలించలేదు. పింఛన్ డబ్బుతోనే జీవిస్తున్న పేద కుటుంబాలను అవస్థలు పాల్జేయాలన్న కుయుక్తులూ సాగలేదు. వలంటీర్లపై కొన్నాళ్లుగా పగబట్టిన చంద్రబాబు ఆ వ్యవస్థనే సమూలంగా లేకుండా చేయాలని కుట్ర పన్నిన సంగతి తెలిసిందే. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వారితో పింఛన్ సొమ్ము పేదలకు పంపిణీ చేయకుండా అడ్డుపడ్డారు. వలంటీర్లు పింఛన్‌దారుల ఇళ్లకు వెళ్లకుండా ఎన్నికల సంఘం(ఈసీ) ద్వారా నిలువరించారు. దీంతో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు పింఛన్ సొమ్ము కోసం మండుటెండలు, వడగాడ్పుల్లో సచివాలయాలకు వెళ్లాల్సి వచ్చింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం.. బాబు ఎత్తుగడను, పింఛనుదారుల ఇబ్బందులను గమనించి పింఛన్ పంపిణీలో జాప్యం జరగకుండా సత్వర చర్యలు చేపట్టింది. సచివాలయాల్లో వీరికి పింఛన్ సొమ్ము వెనువెంటనే అందించేలా ఏర్పాట్లు చేసింది. పింఛన్‌దారులకు మంచినీరు, కుర్చీలు, షామియానాలు వంటివి సమకూర్చింది. ఇలా ఈ నెల నాలుగో తేదీ మధ్యాహ్నం నుంచి మొదలైన పింఛన్ల పంపిణీ కార్యక్రమం శనివారం పొద్దుపోయే వరకు కొనసాగింది. సచివాలయాలకు వెళ్లి పెన్షన్ అందుకోలేని వారు(మంచాన పడిన), అనారోగ్యం, వృద్ధాప్యంతో బాధపడుతున్న వారు, దివ్యాంగులకు వారి ఇళ్లకే సచివాలయ సిబ్బంది వెళ్లి సొమ్ము అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో అలాంటి వారిళ్లకు సచివాలయ కార్యదర్శులు వెళ్లి పింఛన్ సొమ్ము అందజేసి వచ్చారు. ఇలా రెండున్న రోజుల్లోనే ఉమ్మడి విశాఖ జిల్లాలో 98.9(దాదాపు 99) శాతం మందికి పైగా పింఛన్‌దారులకు డబ్బులు అందజేశారు. కాగా.. గడిచిన 58 నెలలుగా తమకెలాంటి ఇబ్బంది కలగకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి నెలా ఒకటో తేదీనే వలంటీర్ల ద్వారా తమ ఇంటికే పింఛన్ సొమ్ము పంపించారని పింఛన్‌దారులు గుర్తు చేసుకుంటున్నారు. తమ సంతోషాన్ని సహించలేని చంద్రబాబు కుట్రలు పన్ని మలమల మాడే ఎండల్లో ఉసూరుమంటూ సచివాలయాలకు వెళ్లే పరిస్థితి తీసుకొచ్చారని శాపనార్థాలు పెడుతున్నారు. తాను మళ్లీ ముఖ్యమంత్రి కాగానే వలంటీర్ల ద్వారా ఎప్పటిలాగే ఇళ్ల వద్దనే పింఛన్ సొమ్ము అందించేలా ఈ ఫైల్‌పైనే తొలి సంతకం చేస్తానని సీఎం వైఎస్ జగన్ చేసిన ప్రకటన.. పండుటాకుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

కాపులకు సీఎం జగన్ పెద్దపీట

- భావితరాలు అభివృద్ధి చెందాలంటే ఆయనే మళ్లీ ముఖ్యమంత్రి కావాలి
- వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి
- సింహాచలంలో కాపు సంఘాల ఆత్మీయ సమావేశం



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి, భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి



పాల్గొన్న కాపు సంఘాల ముఖ్య నాయకులు

సింహాచలం: రాష్ట్రంలో కాపు సామాజిక వర్గానికి పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని, ఈ ఎన్నికల్లో కాపులకు 31 ఎమ్మెల్యే, ఐదు ఎంపీ సీట్లు ఇచ్చారని వైఎస్సార్ సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి తెలిపారు. విశాఖ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన కాపు సంఘాల ఆధ్వర్యంలో శనివారం సింహాచలంలోని ఓ కల్యాణ మండపంలో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాపులంతా రాజకీయంగా ఎదిగితేనే మరింత మందికి సాయం చేయగలుగుతామన్నారు. రాష్ట్రంలో కాపు సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో గుర్తింపు ఇచ్చారన్నారు. అభినవ శ్రీకృష్ణదేవరాయలు.. సీఎం జగన్ అని కొనియాడారు. వెనుకబడిన ఉత్తరాంధ్రలో విశాఖను అభివృద్ధి చేయడం ఎంతో అవసరమన్నారు. ఈ ప్రాంత సమస్యలను అసెంబ్లీ, పార్లమెంట్‌లో లేవనెత్తి పరిష్కరించుకోవాలంటే కాపు సామాజిక నేతలంతా విశాఖ ఎంపీగా తనని, భీమిలి ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. సింహాచలం దేవస్థానంతో ముడిపడి ఉన్న పంచ గ్రామాల భూసమస్య పరిష్కారమయ్యేందుకు కృషి చేస్తానని చెప్పారు.


బీఆర్‌టీఎస్ బాధితులకు మెరుగైన ప్యాకేజీ

ముత్తంశెట్టి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి కాపులంటే ఎంతో అభిమానమన్నారు. ఈ ఎన్నికల్లో సీఎం జగన్ ఐదు ఎంపీ సీట్లు కాపులకు ఇవ్వగా తెలుగుదేశం ఒక్కటే ఇచ్చిందన్నారు. జీవీఎంసీ ఎన్నికల్లో 20 మంది కాపులకు కార్పొరేటర్లుగా అవకాశం ఇచ్చి గెలిపించారన్నారు. డిప్యూటీ మేయర్, ఫ్లోర్ లీడర్, చీఫ్ విప్ పదవులను కాపులకే ఇచ్చారన్నారు. పెందుర్తి మండలం చీమలాపల్లిలో కాపు సంక్షేమ భవనం నిర్మించినట్లు చెప్పారు. ఎండాడలో రూ.31 కోట్ల విలువైన 50 సెంట్ల స్థలాన్ని కాపులకు కేటాయించారన్నారు. గంటా శ్రీనివాసరావు గురించి అందరికీ తెలుసని, ఆయనంతా హైటెక్ అని విమర్శించారు. రాష్ట్రంలో పేదోళ్లు బాగుండాలంటే మళ్లీ సీఎం జగన్ ముఖ్యమంత్రి కావాలని, అప్పుడే విశాఖ రాజధాని అవుతుందన్నారు. పంచ గ్రామాల భూ సమస్య చంద్రబాబు కారణంగానే ప్రారంభమైందని, ఈ సమస్యను పరిష్కరించడానికి వైఎస్సార్ సీపీ కృషి చేస్తోందన్నారు. కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉన్నా.. ఇళ్ల మరమ్మతులకు ముఖ్యమంత్రి అవకాశం కల్పించారన్నారు. బీఆర్‌టీఎస్ బాధితులకు మెరుగైన ప్యాకేజీ అందించామన్నారు. కాపులంతా ఐక్యంగా ఉండి ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కాపు నాయకులంతా బొత్స ఝాన్సీ, ముత్తంశెట్టి శ్రీనివాసరావు అభ్యర్థిత్వాలను బలపరిచారు. నియోజకవర్గాలు మారుస్తూ వస్తున్న గంటా శ్రీనివాసరావుకు ఓటు వేస్తే జరిగే అనర్థాలను వివరించారు. అవినీతికి అడ్డాగా గంటా పాలన ఉంటుందని, కనీసం ఆయన్ని కలిసే అవకాశం కూడా ఉండదన్నారు. నిరుద్యోగుల నుంచి పెద్ద ఎత్తున లంచాలు తీసుకున్న చరిత్ర గంటాదని ఆరోపించారు. గడిచిన ఐదేళ్లలో కేవలం 15 సార్లు మాత్రమే అసెంబ్లీకి వెళ్లారని.. ఆయనకు ఓటు వేస్తే కష్టాలను ఏరికోరి తెచ్చుకున్నట్లే అవుతుందన్నారు.

రాష్ట్ర తూర్పు కాపు సంఘం గౌరవ అధ్యక్షుడు లంక మోహనరావు, విశాఖ తూర్పు కాపు సంఘం అధ్యక్షుడు కెంబూరి చంద్రమౌళి, ఉత్తరాంధ్ర తూర్పు కాపు సంఘం అధ్యక్షుడు గొర్లె శ్రీనివాసనాయుడు, కార్యదర్శి రెడ్డి వెంకటరావు, సింహాచలం తూర్పు కాపు సంఘం అధ్యక్షుడు ఎన్ని భాస్కరరావు, తూర్పు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి లోగిశ గణేష్, రాష్ట్ర కాపుతెలగ బలిజ అధ్యక్షుడు తోట రాజీవ్, విశాఖ కాపుసేన అధ్యక్షుడు బి.ఎస్.మూర్తి, ఆనందపురం జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, ఎంపీపీ కోరాడ ప్రియాంక, సర్పంచ్ చందక లక్ష్మి, ఎంపీటీసీ రామారావు, వైఎస్సార్‌సీపీ ఆనందపురం అధ్యక్షుడు చందక సత్యం, గండిగుండం నాయకుడు గండ్రెడ్డి శ్రీనివాస్, గ్రంథాలయ మాజీ చైర్మన్ మణిశంకర్‌నాయుడు, అడవివరం కో–ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి, 98వ వార్డు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి ఎర్ర వరహానరసింహం, నాయకులు కర్రి సత్తిబాబు పాల్గొన్నారు. అడవివరానికి చెందిన జనసేన నాయకులు వైఎస్సార్ సీపీలో చేరగా.. వారికి బొత్స ఝాన్సీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

మూడేళ్లలో మూడు రెట్లు

- హిందూస్థాన్ షిప్‌యార్డ్ సరికొత్త రికార్డు
- తొలిసారిగా రూ.1,500 కోట్ల టర్నోవర్ మార్కు
- 2023–24లో రూ.109 కోట్ల నికర లాభాన్ని ఆర్జించిన హెచ్ఎస్ఎల్
- దివంగత వైఎస్సార్ చలవతో నౌకాదళంలో విలీనమైన షిప్‌యార్డ్




హిందూస్థాన్ షిప్‌యార్డ్

సాక్షి, విశాఖపట్నం: నష్టాల బాటలో మూడు దశాబ్దాల పాటు నడిచిన హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్.. ఇప్పుడు బెంచ్‌మార్క్ దాటి రికార్డు సృష్టించింది. దివంగత వైఎస్సార్ చలవతో కష్టాల దశ నుంచి గట్టెక్కిన తర్వాత నెమ్మదిగా అడుగులు వేస్తూ.. లాభాల రుచి చూసింది. వరసగా రెండో ఏడాది రూ.1000 కోట్ల టర్నోవర్ మార్కును దాటింది. విదేశీ షిప్‌లను సైతం మరమ్మతులు చేస్తూ.. విశాఖను షిప్ రిపేర్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో హెచ్ఎస్ఎల్ దూసుకుపోతోంది. 2020–21తో పోల్చి చూస్తే ఏకంగా మూడు రెట్ల టర్నోవర్‌ను సొంతం చేసుకుంది.

1941లో సింధియా షిప్‌యార్డ్‌గా ప్రస్థానం ప్రారంభించి.. 1961లో జాతీయం చేయడంతో హిందూస్థాన్ షిప్‌యార్డ్‌గా రూపాంతరం చెందింది. అనంతరం కొద్ది సంవత్సరాలకే నష్టాల బాట పట్టింది. ఒకానొక దశలో మూత పడే స్థితికి చేరుకుంది. దీనిపై అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి స్పందించి.. షిప్‌యార్డ్‌ను రక్షణ శాఖలో విలీనం చేస్తే లాభాల బాట పడుతుందని కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చారు. సాధ్యాసాధ్యాలు పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం.. 2009లో రక్షణ శాఖలో షిప్‌యార్డ్‌ను విలీనం చేసింది. అప్పటి నుంచి భారత నౌకాదళానికి సంబంధించిన మరమ్మతుల ఆర్డర్లు ఒక్కొక్కటిగా తీసుకుంటూ.. నష్టాలను క్రమంగా తగ్గించుకుంది. 2020–21లో 478 కోట్ల టర్నోవర్ సాధించిన హెచ్ఎస్ఎల్, 2021–22లో రూ.755 కోట్లు,2022–23లో రూ.1103 కోట్ల బెంచ్ మార్క్ దాటింది. 2023–24లోనూ అదే దూకుడుతో ముందుకెళ్తూ.. ఏకంగా రూ.1597 కోట్ల టర్నోవర్‌కు చేరుకుంది. వర్క్ ఆర్డర్లు దక్కించుకోవడంతో దేశంలోని ఇతర సంస్థలతో పోటీ పడుతూ.. నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకుని సరికొత్త రికార్డ్ సృష్టించింది. 31 శాతం వృద్ధితో రూ.109 కోట్ల నికర లాభాలను దక్కించుకోవడం విశేషం.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఉద్యోగిపై ఈసీ చర్యలు



వెలగపూడితో కలసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బాలస్వామి(ఫైల్)

ఆరిలోవ: ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగిపై ఈసీ చర్యలు తీసుకుంది. జీవీఎంసీ 12వ వార్డులో శానిటరీ వర్కర్‌గా పనిచేస్తున్న తురకపూడి బాలస్వామిని ఉద్యోగం నుంచి తొలగించింది. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు చేపట్టిన ఎన్నికల ప్రచారంలో బాలస్వామి పాల్గొన్నారు. దీనిపై 'టీడీపీ ఎన్నికల ప్రచారంలో శానిటరీ వర్కర్' శీర్షికతో ఈ నెల 5న 'సాక్షి' కథనం ప్రచురించింది. స్పందించిన ఎన్నికల అధికారులు బాలస్వామిని ఉద్యోగం నుంచి తొలగించినట్లు శనివారం తెలిపారు. ఇదిలా ఉండగా.. బాలస్వామి 12వ వార్డులో శానిటరీ వర్కర్‌గా పనిచేస్తున్నట్లు రికార్డుల్లో ఉన్నా.. పక్కా రాజకీయ నాయకుడిగా చలామణి అవుతున్నారు. ఓ యువకుడిని నియమించుకుని.. అతని ద్వారా పనులు చక్కదిద్దుతున్నారు. ఒకరి స్థానంలో మరొకరు ఉద్యోగం చేయడానికి అధికారులు ఎలా అనుమతి ఇచ్చారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

చికిత్స పొందుతూ ఖైదీ పరార్

ఆరిలోవ: విశాఖ కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్న ఓ ఖైదీ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ ఎస్కార్ట్ కళ్లుగప్పి పరారయ్యాడు. జైలు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. తూర్పు గోదావరి జిల్లా తాళ్లరేవు మండలం పెడవలస గ్రామానికి చెందిన బి.మహాలక్ష్మి అలియాస్ రాజు 2023 ఆగస్టు 7 నుంచి విశాఖ కేంద్ర కారాగారంలో శిక్ష ఖైదీగా ఉంటున్నాడు. గత నెల 11న కడుపునొప్పి రావడంతో అతన్ని జైలు అధికారులు కేజీహెచ్‌కు తరలించారు. అప్పటి నుంచి రాజేంద్ర ప్రసాద్ వార్డులో చికిత్స పొందుతున్నాడు. ఈనెల 5న బాత్‌రూంకు వెళతానని ఎస్కార్ట్‌కు చెప్పి తప్పించుకొని పారిపోయాడు. బాత్‌రూం నుంచి ఎంతకీ రాకపోవడంతో అక్కడ ఎస్కార్ట్ పరిశీలించారు. కనిపించకపోవడంతో పరారైనట్లు గుర్తించి ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి పరారైన ఖైదీ గురించి గాలిస్తున్నారు.

ఆకట్టుకుంటున్న నేషనల్ సిల్క్ ఎక్స్‌పో


చీరలు ప్రదర్శిస్తున్న మహిళ

డాబాగార్డెన్స్: నగరంలోని గ్రీన్‌పార్క్‌లో ఏర్పాటు చేసిన నేషనల్ సిల్క్ ఎక్స్‌పో వస్త్ర ప్రదర్శన, విక్రయాలకు విశేష స్పందన లభిస్తోంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఉగాది పండగ, పెళ్లిళ్ల సీజన్ సందర్భంగా సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే విస్తృత శ్రేణి వస్త్రాల ప్రదర్శన, విక్రయాలు చేపట్టినట్టు తెలిపారు. ఎన్నో రకాల చీరలు, సల్వార్‌లు, టాప్స్, లెనిన్ వస్త్రాలు ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. దేశం నలుమూలల నుంచి ప్రసిద్ధ డిజైనర్స్ రూపొందించిన వస్త్రాలు ఇక్కడ ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయన్నారు. ఈ ఎక్స్‌పో ఈ నెల 8వ తేదీ వరకు ప్రతి రోజూ ఉదయం 11 నుంచి రాత్రి 8.30 గంటల వరకు ఉంటుందని వివరించారు. నగర ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

పేదింట్లో కల్యాణమస్తు

- కొడుకుగా బాధ్యత తీసుకున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫాతో భరోసా
- 1,782 జంటలకు రూ.11.39 కోట్ల లబ్ధి

ఎంవీపీకాలనీ: ప్రస్తుత రోజుల్లో ఆడపిల్లకు పెళ్లి చేయాలంటే పేద కుటుంబాలకు భారంగా మారుతోంది. ఎంత తక్కువ ఖర్చుతో వేడుక నిర్వహించాలన్నా పెళ్లికి బంగారు తాళిబొట్టు, నూతన వస్త్రాలు, భోజనాలు, పెళ్లి మండపం ఇలా పెళ్లి భజంత్రీ మోగే వరకూ ఖర్చులు చేయాల్సిన పరిస్థితి. ఈ క్రమంలో ప్రైవేట్ వ్యాపారుల వద్ద అప్పులు చేసి, వాటిని తీర్చలేక జీవితాంతం సతమతమవుతున్నారు ఆడపిల్లల తల్లిదండ్రులు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని పెళ్లి చేసుకునే చెల్లమ్మలకు అక్షరాల రూ.లక్ష ఇస్తానంటూ ఎన్నికల సమయంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిగా ఎన్నికైన తర్వాత ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీతోఫా పథకాలతో ఈ ఐదేళ్లకాలంలో నవ జంటలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నజరానా అందించింది. వారి కల్యాణం కమనీయం చేసింది. 2023 వరకు ఐదు విడతలుగా నవ జంటలకు నిధులు అందజేసింది.

ఇదీ పథకం ఉద్దేశం

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగ నవ జంటలకు ఆర్థిక భరోసా కలిగించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫా పేరిట ఈ పథకాన్ని అందిస్తోంది. ఈ పథకం ద్వారా పెళ్లి చేసుకోబోయే ఆయా జంటలకు రూ.50 వేలు నుంచి రూ.1.50 లక్షల వరకు నిధులు అందజేస్తోంది. ఈ నిధుల ద్వారా కొత్త జంటలకు ఆర్థిక భరోసా కల్పించాలన్నది రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. గతంలో రూ.35 వేల నుంచి రూ. లక్ష వరకు ఉన్న ఈ మొత్తాన్ని జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయా కేటగిరీల వారీగా యాభైశాతం వరకు పెంచింది. కులాంతర వివాహం చేసుకున్న జంటలకు సైతం భారీగా నిధులు పెంపుదల చేసింది.

నవశకం
సంక్షేమ వంతశకం

కేటగిరీ	నాడు	నేడు
ఎస్సీ	రూ.40,000	రూ.1,00,000
ఎస్సీ (కులాంతరం)	రూ.75,000	రూ.1,20,000
ఎస్టీ	రూ.50,000	రూ.1,00,000
ఎస్టీ (కులాంతరం)	రూ.75,000	రూ.1,20,000
బీసీ	రూ.35,000	రూ.50,000
బీసీ (కులాంతరం)	రూ.50,000	రూ.75,000
మైనారిటీ	రూ.50,000	రూ.1,00,000
దివ్యాంగులు	రూ.1,00,000	రూ.1,50,000


యువజంటలతో అధికారులు(ఫైల్)

1,782 జంటలకు రూ.11.39 కోట్ల లబ్ధి

2023 వరకు ఐదు విడతల్లో రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీతోఫా నిధులను మంజూరు చేసింది. ఈ ఐదు విడతల్లో జిల్లాలో 1,782 జంటలకు లబ్ధి చేకూరింది. వీరికి రూ.11,39,10,000 నిధులను ఆర్థిక సాయంగా ప్రభుత్వం అందజేసింది. గత ప్రభుత్వంలో ఉమ్మడి విశాఖ జిల్లాలో ఐదు వేలమందికి పైగా లబ్ధిదారులకు రూ.14కోట్లు నిధులు అందజేసింది. అయితే ఉమ్మడి విశాఖ.. మూడు జిల్లాలుగా మారింది. ప్రస్తుతం విశాఖ జిల్లాలోని లబ్ధిదారులకే రాష్ట్ర ప్రభుత్వం రూ.11.39 నిధులు కేటాయించింది. దీని బట్టి చూస్తే గత ప్రభుత్వంతో పోలిస్తే రెండింతలు ఎక్కువ లబ్ధి నవ జంటలకు చేకూరింది.

కొంప ముంచిన 'వెలుతురు వేట'

- కళ్లెదుటే బోటు దగ్ధం
- కాలిన గాయాలతో సముద్రంలో దూకేశాం
- ఘటనను వివరించి రోదించిన బాధిత మత్స్యకారులు

మహారాణిపేట: కాసులు కురిపించే ట్యూనా చేపల వేట వారి ప్రాణాల మీదకు తీసుకొచ్చింది. లైట్ వెలుతురులో ట్యూనాలు అధికంగా దొరుకుతాయన్న ఆశ కొంపముంచింది. విశాఖ తీరానికి 20 నాటికల్ మైళ్ల దూరంలో శుక్రవారం మధ్యాహ్నం బోటులో జరిగిన అగ్ని ప్రమాదంలో కాకినాడ జిల్లాకు చెందిన 9 మంది మత్స్యకారులు గాయపడిన సంగతి తెలిసిందే. వీరిని ఐసీజీఎస్ వీరా నౌక సిబ్బంది రక్షించి కేజీహెచ్‌లో చేర్పించారు. కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న వీరిని శనివారం పలువురు పరామర్శించారు. సంఘటన జరిగిన తీరు వివరిస్తూ.. వీరంతా రోదించారు. వేటాడిన మత్స్య సంపద, ఇతర సామగ్రి, లక్షలాది రూపాయలు విలువ చేసే బోటు, వలలు అగ్నికి ఆహుతి అయ్యాయని వాపోయారు. ప్రాణాలు కాపాడుకునేందుకు సముద్రంలో దూకేశామని వివరించారు. 'రాత్రి సమయం లైట్ వెలుతురులో వేట చేస్తే ట్యూనా చేపలు అధికంగా దొరుకుతాయన్న ఆశతో జనరేటర్ ఆన్ చేశాం. శుక్రవారం ఉదయం జనరేటర్‌ను పరిశీలించగా.. షార్ట్ సర్క్యూట్‌తో అప్పటికే మంటలు చెలరేగి ఉన్నాయి. జనరేటర్ నుంచి ఆయిల్ ట్యాంక్‌కు మంటలు వ్యాప్తి చెందాయి. తేరుకునే లోపు మంటలు బోటు మొత్తం చుట్టిముట్టేశాయి. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలిన గాయాలతో సముద్రంలోకి దూకేశాం. కోస్ట్ గార్డు నౌక వస్తుందని తెలుసుకున్న తర్వాత సిబ్బంది కోసం ఎదురు చూశాం. ఒక వైపు ఆందోళన, ఇంకో వైపు గాయాల బాధ, ప్రాణాలు రక్షించుకునేందుకు మూడు గంటల పాటు నరకయాతన అనుభవించాం' అని మత్స్యకారులు వివరించారు. గత నెల 26న శ్రీ దుర్గాభవాని పేరు గల ఐఎన్‌డీ ఏపీ47 బోటులో 9 మంది వేటకు వెళ్లారు. వీరిలో ఆర్.సత్తిబాబు 80 శాతం. కె.ధర్మారావు 60 శాతం, ఎస్.వజ్రం 38 శాతం కాలిపోయారు. దండుపల్లి శ్రీను, ఎం.భైరవి, ఆర్.గంగాద్రి, డి.వీరబాబు, వై.సత్తిబాబు, ఎస్.సత్తిబాబు గాయపడ్డారు.


గాయపడ్డ మత్స్యకారులు

'కుల రాజకీయాలకు జీవీఎల్ బలి'

సీతమ్మధార: జీవీఎల్ నరసింహారావుకు ఎంపీ సీటు కేటాయించకపోవడం అన్యాయమని జన జాగరణ సమితి ఆధ్వర్యంలో విశాఖ పార్లమెంట్ పరిధిలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. ద్వారకానగర్, ఆర్టీసీ కాంప్లెక్స్, గురుద్వార్ జంక్షన్, పీఎంపాలెం స్టేడియం, మద్దిలపాలెం జంక్షన్, ఏయూ ఇంజినీరింగ్ గేటు, సిరిపురం జంక్షన్, జగదాంబ, ఎన్ఏడీ, గాజువాక జంక్షన్ తదితర ప్రాంతాల్లో వారు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమితి రాష్ట్ర కన్వీనర్ వాసు మాట్లాడుతూ ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులతో సన్నిహిత సంబంధాలు ఉన్న జీవీఎల్ కుల రాజకీయాలకు బలైపోయారన్నారు. జీవీఎల్‌కు ఎంపీ సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు.

జీవీఎల్‌కు ఎంపీ సీటు కేటాయించాలి

విశాఖ సిటీ: విశాఖ అభివృద్ధి చెందాలంటే ఎంపీ సీటు జి.వి.ఎల్.నరసింహారావుకు కేటాయించాలని ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి అధ్యక్షుడు రాజుగౌడ్ యాత డిమాండ్ చేశారు. జగదాంబ జంక్షన్ ప్రాంతంలోని సమితి కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మూడేళ్లుగా జీవీఎల్ విశాఖ అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. సమావేశంలో దక్షిణ నియోజకవర్గం మైనారిటీ నాయకుడు సయ్యద్ ముస్తఫా, రాజ్ కుమార్, నాయుడు, రమణ పాల్గొన్నారు.

జీవీఎల్‌కు సీటు ఇస్తే సహకరిస్తాం..

జి.వి.ఎల్.నరసింహారావుకు విశాఖ ఎంపీ సీటును బీజేపీ కేటాయిస్తే సహకరించి గెలిపించుకుంటామని నవ్యాంధ్ర సొండికుల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నెమలిపురి కోటేశ్వర చౌదరి ఓ ప్రకటనలో తెలిపారు. తమ సామాజిక వర్గాన్ని కేంద్రం ఓబీసీ జాబితాలో చేర్చే విషయంలో జీవీఎంసీ చేసిన కృషితో ఎంతో మేలు జరిగిందన్నారు.

3,650 కిలోల పీడీఎస్ బియ్యం పట్టివేత

ఇద్దరి అరెస్ట్

పీఎంపాలెం: అక్రమంగా తరలిస్తున్న సుమారు 3,650 కిలోల పీడీఎస్ బియ్యాన్ని సివిల్ సప్లయ్ అధికారులు పట్టుకున్నారు. పీఎంపాలెం సీఐ వై. రామకృష్ణ తెలిపిన వివరాలు..భీమిలి మండలం సోమన్నపాలేనికి చెందిన మరుపల్లి సాయి, కాపులుప్పాడకు చెందిన తూము అప్పలనాయుడు బొలేరాలో బియ్యం అనధికారికంగా రవాణా చేస్తున్నారు. ఈ క్రమంలో సివిల్ సప్లయ్ సీనియర్ చెకింగ్ అధికారి డి. రామకృష్ణ ఉజ్వల ఆస్పత్రికి ఎదరుగా ఉన్న జాతీయ రహదారిపై వాహనాన్ని తనిఖీ చేయగా పీడీఎస్ బియ్యం కనిపించాయి. దీంతో వాహనంలో ఉన్న 3,650 కిలోల బియ్యం బస్తాలను మద్రిపాలెంలోని ఎంఎల్ఎస్ పాయింట్‌కు అప్పగించారు. నిందితులను అదుపులోకి తీసుకుని పోలీసులు కేసు నమోదు చేశారు.

ఇంటిగ్రేషన్ సామర్థ్యం పెంపుపై ఫోకస్

సింధియా: ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ అడ్వైజర్ -మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీసెస్ (ఎంఈఎస్) సమన్వయ సమావేశాన్ని శనివారం ఐఫా అధికారి కె.బాలకృష్ణ, చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఆఫీసర్ రియర్ అడ్మిరల్ మురళీమోహన్ సంయుక్తంగా నిర్వహించారు. ఐఫా-ఎంఈఎస్ ఇంటిగ్రేషన్ సామర్థ్యాన్ని మెరుగు పరచడానికి చేపట్టాల్సిన అంశాలపై సమగ్రంగా చర్చించారు. పని ప్రతిపాదనల కోసం ప్రాసెసింగ్ టైమ్‌లైన్‌లను క్రమబద్ధీకరించడం, మౌలిక సదుపాయాలు వేగవంతం చేయడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగిందని నేవీ వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి.

18 నుంచి అప్పన్న వార్షిక కల్యాణోత్సవాలు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి వార్షిక కల్యాణ మహోత్సవాలను ఈనెల 18 నుంచి 24వ తేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నట్టు దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి తెలిపారు. సింహాచలం దేవస్థానం, వైదిక వర్గాలు, దేవస్థానం విభాగాల అధిపతులతో ఈవో శనివారం సమావేశం నిర్వహించారు. కల్యాణోత్సవాలను పురస్కరించుకుని విశేషంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈనెల 19న శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి వార్షిక కల్యాణోత్సవం, ఎదుర్కోలు ఉత్సవం, రథోత్సవం నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. అలాగే జాలారి పెద్ద రథసారధి ఆహ్వానం, కల్యాణోత్సవం రోజు ఏర్పాటు చేయాల్సిన విద్యుద్దీపాలంకరణ, శానిటేషన్, ప్రముఖులకు కల్యాణోత్సవ ఆహ్వానపత్రికలు అందించే విషయంపైనా చర్చించారు. దేవస్థానం దేవస్థానం చార్యులు టి.పి.రాజగోపాల్, ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, ఈఈలు శ్రీనివాసరాజు, రాంబాబు, ఏఈవోలు వి.బి.వి రమణమూర్తి, నరసింహరాజు పాల్గొన్నారు.

సండే క్లాసిఫైడ్స్ | సాక్షి

Education

■ అడ్మిషన్స్ FAST TRACK: (ఇంటర్/ డిగ్రీ/డిప్లొమా /బీటెక్ ఫెయిల్) ఇండియా/UK/ USA/ యూరప్‌లో MS/MBA/MBBS/LLB/PG/ PHD/ ఫార్మసీ/నర్సింగ్ చేసే అవకాశం: 7893080835 [HA-15]

■ SDA: EAPCET & POLYCET Short -Term coaching / Tuitions 1-10th (all Subjects) / Spoken English / Spoken Hindi PM Palem 8309911733 [WB-490]

Real Estate

COMMERCIAL FOR RENT

■ Commercial Officer Space for Rent, 2nd Floor, 1650 Sft., Semi Furnished, Vinaygar Heights, Sampath Vinayaka Temple Road, Assilmetta. Ph : 76809 69623, 91823 33031 [V- 2440]

FLAT FOR SALE

■ MVP Colony, Vizag 1800 Sft. 3 Bed Room Flat East Facing Yendada 950 Sft. 2 Bed Room Flat East Facing For sale. Cont : 99082 32343, 80087 21195 [V-2455]

■ 2 B/R 825 Sft. N/F, Satya Sai Residency, Nr. Virat Nagar, Laxminarasimha Nagar, Nr. Simhachalam Dept., Flat for Sale. Cont : 89786 23126 [V- 3118]

■ Sattivanipalem, Vizag New Gated Community Flats 2BHK Flat 32 Lacs and 3BHK Flat 50 Lacs 865/970/ 1040 /1375 Sft. Club House, Swimming Pool, Car Parking, Ready to occupy from may 2024 onwards for 3700/- Sft. (Rates may hike after Elections) Phone/WhatsApp : 90300 84099 [V- 2467]

■ 2000 Sft. 3 BHK New Flat for sale at Beach Road, Near VUDA Park, Visakhapatnam. Contact : 80080 14447 [V- 2453]

■ 1580 Sft. 3 BHK New Deluxe Flat for sale. Near Akkayyapalem, Visakhapatnam. Cont : 80080 14447 [V- 2452]

■ 2200 Sft. 3 BHK New Flat for sale at Seethammadhara, Visakhapatnam. Cont : 80080 14447 [V- 2451]

■ 3BHK, 1500 Sft. at Lasons Bay Colony Beach Road, Individual Flat and 1500 Sft. Flat at Sujatha Nagar, Pendurthi. Ph : 99519 91114 [V- 2476]

■ 2BHK Flat @ PM Palem 2nd Bus Stop East Facing, Fully Furnished and Ready to Occupy. Ph : 77802 11528, 90144 46874 [V- 786742]

FLATS FOR SALE
Gated Community, 2 BHK, 1225 Sft. & 1110 Sft., NEW FLATS, Vaisakhi Skyline, Yandada, Vizag with ATTRACTIVE PRICE
8184815118
8520957200

LUXURY FLATS FOR SALE
EAST FACING, 1750 Sft 2nd Bus Stop, Near Nookalamma Temple, P.M. Palem, Vizag. Under construction.
93933 89389

PROPERTY FOR SALE
MADHURAWADA
306 Sq.Yds. (40x70) VUDA Plot. N/F, 33 Ft. BHOGAPURAM 316 Sq.Yds. (57x50) VUDA Plot S/F Corner 40 Ft. Rd. for Sale.
DIRECT PARTIES ONLY
90636 48400

■ Urgent 3BHK Flat for Sale at Madhurawada. Lift & Car Parking. Muncipal Water, NH-5 Highway facing. Ph : 83741 00480, 99593 82737 [V- 786739]

■ లంకెలపాలెం, 22 L (Cash) ఉగాది ఆఫర్, 2 BHK, 935 Sft, వాస్తు, పార్కింగ్, లిఫ్ట్, RK లేఅవుట్, 40 ఫీట్ రోడ్స్, శాంతి టాలెంట్ స్కూల్ వెనుక. ఫోన్ : 91107 37860, 93965 58800 [V- 6455]

■ పెందుర్తి, 30 L (Cash) ఉగాది ఆఫర్ అఖిలేశ్వరి హాస్పిటల్, 2 BR, 990 Sft, వాస్తు, కార్ పార్కింగ్, లిఫ్ట్, NE కార్నర్, ఈస్ట్ ఫేస్, 40 ఫీట్ రోడ్స్. ఫోన్ : 91107 37860, 93965 58800 [V- 6456]

■ 3 BHK 2750 Sft Total Cupboard Works & Fully Furnished. Sea view Each Floor one Flat, Two car Parking, Near by Taj Hotel, R.K.Beach, Vizag. Ph: 98491 88559. [V-11874]

■ 1650 Sft. E/F, 74 Sq.yds UDS, Lift, Car parking & Generator, 3 Yrs Old, 3rd Floor, Group House, N.G.G.O's Colony, Akkayyapalem. Sft. Cost : 7500/-. Ph : 76589 48288 [V- 3091]

■ 1065 sft, 1125 sft 2BHK PM palom Last bus stop 1495 sft Gayatri College, Backgate Cont. 9440129192, 9908718999 [C-718473]

HOUSE FOR SALE

■ Independent House Sale G+2 115 Sq.yds, North Facing, Bike Parking Getting 40K Rent at Maddilapalem. Ph : 94931 94994 [V- 3094]

■ Commercial building (3 Floors), 75 Sq.yds. South Facing @ OldITI Jn. Opp : HP Petrol Bunk, Kancharapalem, Visakhapatnam. No brokers Please. Cont : 96665 36888 [V- 1525]

■ చంద్రయ్యపేటకు 3 కి॥మీ॥ దూరంలో మద్రివలస గ్రామాన్ని ఆనుకుని మహాగని మొక్కలతో గ॥ రూ. 4499/-, ఇన్‌స్టాల్‌మెంట్ సౌకర్యం కలదు & 20 లక్షలకే సబ్బవరంలో ఇల్లు. సంప్ర॥ 70934 10171 [V-1521]

BUILDING FOR SALE / LEASE
7000 Sft. Building each floor 1680 Sft. is for Sale or Long lease for Corporate Offices, Hostel or Guest House in APHB Colony, Near Gangavaram Port Road, Pedagantyada.
98493 13116

HOUSE for SALE
280 sq.yds. MVP Colony Sector - 1, South facing 3 STOREY BUILDING with all amenities near to Highway is for sale. Call :
98481 93456

CAR GIFT OFFER
VMRDA అప్రూవ్డ్ లే అవుట్. రెడీ టు కనస్ట్రక్షన్.
- 1000 గజాలు కొన్నవారికి రూ. 6 లక్షలు విలువైన కారు గిఫ్ట్.
- 500 గజాలు కొనేవారికి రూ. 3 లక్షలు క్యాష్.
- 200 గజాలు కొనేవారికి రూ॥ 1 లక్ష క్యాష్.

73308 11149

■ చినముషిడివాడ - జోగులాంబ బస్టాప్ దరి 289 చ॥గ॥ల్లో సెల్లార్ + 2 ఫ్లోర్ కమర్షియల్ + 3 BHK ఫ్లోర్ ఫుల్ ఫర్నిచర్, లిఫ్ట్ సౌకర్యంతో అమ్మకం. ఫోన్ : 93987 12347, 98495 54873 [V- 3109]

LAND FOR SALE

■ 82 సెంట్లు అగ్రికల్చరల్ ల్యాండ్ ఫర్ సేల్, పీలా జగ్గారావు లిక్కర్ గోడౌన్ దగ్గర, అనకాపల్లి. Contact : 88002 34608 [V-2441]

■ నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ స్కీమ్‌కి అనువుగా ఉన్న షెడ్స్ & బ్యాంకు లోన్‌కి కావలసిన సదుపాయములతో ఉన్న 4 ఎకరముల భూమి, బోరుతో అమ్మకం. ✆ 63006 87546 [B-3277]

PLOT FOR SALE

■ పరవాడ మండలం, నునపర్తి రోడ్, రావాడ గ్రామంలో 200 గజాలు ఈస్ట్ ఫేసింగ్ వుడా అప్రూవ్డ్ స్థలం అర్జెంటుగా అమ్మకానికి కలదు. ఫోన్ : 99896 01514 [V- 2432]

■ 200 Sq.yds E/F Plot No. 2 of Subhagruha Sukruthi Lohitha 3 at Sontyam / Mamidilova village Near to Pendurthi - Anadapuram high way. Ph : 97013 48433 [V- 796991]

■ సబ్బవరం మండలం, లగిశెట్టి పాలెం మెయిన్ రోడ్డుకు ఆనుకొని ఉన్న లేఅవుట్‌లో 178 చ॥గ॥ ప్లాటు అమ్మకమునకు కలదు. VUDA (Loan) Available. (No మీడియేటర్స్) డైరెక్ట్ పార్టీ. ఫోన్ : 99482 86429 [V- 6458]

■ శుభగృహ VMRDA అప్రూవ్డ్ ప్లాట్స్ వైజాగ్‌లో కొంత్యాం, తగరపువలస, భోగాపురం, కొత్తవలస నందు కలవు. గజం 5000/- నుండి 18000/- వరకు కలవు. 80% బ్యాంక్‌లోన్ సదుపాయం కలదు. Job Opportunity కలదు. సంప్ర॥ 95534 27982. [V- 11915]

■ సబ్బవరం జంక్షన్‌కి సమీపంలో రిజిస్ట్రార్ ఆఫీస్ వెనుక గల లే అవుట్ నందు 100 చ॥గ॥ ఇండ్ల స్థలం రూ.14లక్షలు మాత్రమే. వివరాలకై సంప్ర॥ భాను @ 83099 48334 [V- 3694]

■ భోగాపురం టోల్‌గేట్ దగ్గర నేషనల్ హైవేకి 4 కి॥మీ॥ లో మామిడి సాగుతో 100 గజాల నుండి ఇండ్ల స్థలాలు కలవు. గజం కేవలం 3999/-, చుట్టూ కాంపౌండ్ వాల్, ల్యాండ్ కన్వర్షన్ స్పాట్ రిజి॥తో 76720 16183. [V- 1818]

■ NH-16 ఆనందపురం నుండి పెందుర్తి హైవే రోడ్‌లో కొంత్యాం దగ్గరలో VUDA అప్రూవ్డ్ 6 లైన్స్ హైవేకి 2వ బిట్‌లో 250 చ॥గ॥ & 150 చ॥గ॥ అమ్మకం. ఫోన్ : 99835 91877, 94934 31577 [V- 823763]

■ ఆనందపురం-పెందుర్తి హైవే మధ్య కొంత్యాం దగ్గరలో VMRDA అప్రూవ్డ్ 521, 533, 1054 గజాలు 40' రోడ్ గవర్నమెంట్ రేట్ కన్న తక్కువ ధరకే కలదు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ఫోన్ : 98851 66445 [V- 823765]

■ North Face Plot 300 Sq.yds 40x70 at Chandipuri Colony, Prahaladapuram, Gopalapatnam For Sale 2 Cr, Brokers Excuse. Call Ph: 9959100999 [HA-1400]

TO-LET

■ Rent for Godown 20x40 Size at Electrical Office street, Nidanamdoddi, Anakapalli. Ph : 85006 69757 [V- 791080]

■ Kakani Nagar Near Vizag Airport 2 Bedroom A/C, Fully Furnished Apts, 1st Floor, Lift Rent: 17,000 & Another 2 Bedroom Rent: 11,000, Ph: 9553333528 [HA-04]

Services

BUSINESS OFFER

■ నెలకు మంచి ఆదాయం వచ్చు మాన్యు ఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీ(న్యూ మిషనరీ) & ప్రొడక్ట్ ఫార్ములాతో సప్లై & ఇనిస్టాల్ చేసి ఇవ్వబడును ✆ 73967 98623 [B-3182]

■ ద్వారకాఎంటర్‌ప్రైజెస్॥పేపర్ ప్లేట్ & LED మిషన్స్ పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం ఉచిత ముడిపదార్థాలు 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. 9810515624, 8800496710 [G-1454]

■ SVS TDR CONSULTANTS TDR bonds available across Andhra Pradesh Contact: 6305216567, 6305226567 [WB-772]

DRIVING SCHOOL

■ Leo Lady Driving School. How to Learn 2 & 4 Wheeler's in easy tips. Professional Lady Instructor at ur convenience time & Place (Pickup & Drop). Ph : 98663 72668. [V- 6459]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11800]

మెగా హోమ్ లోన్ / మార్టిగేజ్ / పర్సనల్
లోన్స్ మేళా
EASY HOME LOAN • REG CHARGES • SUBSIDY
WITH LOWEST RATE OF INTEREST
లోన్స్ ఇవ్వబడును
0% PROCESSING FEE
సబ్సిడి ఫ్రీ గా పొందండి
9281043854
9281043855
BHARAT BANK
TOLL FREE : 1800 891 4234

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న వస్తువులను విడిపించి మార్కెట్ ధర ప్రకారం కొని స్పాట్‌క్యాష్ ఇవ్వబడును. ఆఫీసులో పనిచేయుటకు లేడీరిసెప్షనిస్టులు & రికవరీ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత : ఇంటర్, ఆపైన. జీతం : 14,500 - 22,000 వజ్ర గోల్డ్ కంపెనీ. ✆ 90300 86615 [B-1264567]

MACHINERY FOR SALE

■ RAYMOND 5 Roller & 3 Roller Mill Good Condition for sale, Sri Devi Minerals 9790798855/ 8667519845. [IA-9286]

Wanted

■ A.P. లో అన్ని జిల్లాలలో ఉన్న రైల్వేస్టేషన్స్‌లో అవుట్ సోర్సింగ్ ద్వారా పనిచేయుటకు బుకింగ్ క్లర్క్స్, ఎంక్వైరీ, అనౌన్సర్స్, జూనియర్ ఇంజనీర్స్, సూపర్‌వైజర్స్, గ్యాంగ్‌మెన్, ట్రాక్‌మెన్, సిగ్నల్ ఆపరేటర్స్, అటెండర్స్, ANM, GNM, B.Sc (నర్సింగ్) గా చేయుటకు 10th, ఇంటర్, ఏదే డిగ్రీ, బీటెక్, డిప్లమో (ఆల్ బ్రాంచెస్) ఏదే P.G, MBA, MCA, ITI (ఆల్ ట్రేడ్స్) చేసినవారు M/F కావలెను. జీతం : 12 K - 40 K. ఫోన్ : 89770 11865, 89770 11864 [V- 11928]

■ Experienced Chef cum Guest House keeper at SR Puram near Sontyam Road, Visakhapatnam. Food and Lodging will be provided. Ph : 89058 90542, 99511 66745 [V- 2469]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. మీ పేరు, అడ్రస్ కాల్ / వాట్సప్ చేయగలరు. 90596 63584, 95026 15217. [M-1185020]

CHANGE OF NAME
I, AJAY KUMAR PATAWRI (Old Name) S/o Motilal Patawri, Residing at Flat No. 402,Sri Shiridi Satya Sai Sudharma Residency, 13-3-27, Third Lane, Ward-31,Railway New Colony, Visakhapatnam (Urban), Visakhapatnam, Andhra Pradesh-530016. I have changed my name as AJAY PATAWARI (New Name) Hereafter my name is known as AJAY PATAWARI (New Name)

CHANGE OF NAME
I, PEELA HUSWANTH, S/o. PEELA SRINIVASA RAO, D.No. 54-3-11/2, Ramalayam Street, Isukathota, Visakhapatnam - 530022. A.P. have My Name as HUSWANTH in My Graduation Certificate from IIT Kharagpur HUSWANTH (Name in Graduation Certificate) and PEELA HUSWANTH (Name in all other certificates) (Surname is PEELA) refers to the same person.

■ విజయవాడలో ఇంటి వద్దనే ఉండి Male పేషెంట్‌ని చూసుకొనుటకు ICU Experienced నర్సులు (GNM, B.Sc నర్సింగ్), సీనియర్ కాంపౌండర్స్, OT టెక్నీషియన్స్ కావలెను. వ + భో + జీతం. ✆ 98850 25559, 98853 99999 [B-755]

■ Seeking Experienced Professional in the Tourism Sector with over 4 years of Experience with Bachelor's Degree (in any field) for a Tourism Development project in the Araku - Lambasingi region. The Candidate to be Stationed in Paderu, ASR District. Interested, please email your CV to sajith.shaik@inidesignstudio.com and ketan.patel@inidesignstudio.com [IIA 00016]

■ Urgent Requirement wanted Staff Male / Female part time / Full Time No. of Jobs-10. Summer Jobs Available. Contact : 76739 05876, 78976 97989 [V-11911]

■ Pharma Company లో Helpers గా పనిచేయుటకు అర్జంటుగా Helpers కావలెను. జీతం : 12K to 45K, Location అచ్యుతాపురం, అనకాపల్లి జిల్లా. ఫోన్ : 88859 29369 [V- 786855]

■ Wanted Pre-Primary & Primary Teachers for classes Nur. to 5th (E.M) Sal : Neg. Cont : Sri Gayatri Vidyanilayam, Sector - 3, MVP Colony. Ph : 87127 76256, 92466 12798 [V- 36519]

■ మొక్కల పని చూసుకొనుటకు బోయపాలెం పొలంలో వాచ్‌మెన్ కావలెను. రూమ్, వాటర్, కరెంట్ సదుపాయం కలదు. మంచి జీతం ఇవ్వబడును. ఆసక్తిగలవారు సంప్రదించవలెను. డి. రాజశేఖరరెడ్డి. ఫోన్ : 92466 12798 [V- 36520]

■ ఇంటిపని, హౌస్ కీపింగ్ & నైట్ వాచ్ మెన్‌గా పనిచేయుటకు ఆడవారు కావలెను. ఉచిత వసతి + భోజనం, సీతమ్మధార, వైజాగ్. సంప్ర : 78426 72506 [V- 36461]

■ దొండపర్తిలో ఇంటిపని, వంటపని చేయుటకు 40 సం॥ లోపు గల ఆడమనిషి కావలెను. ఉ॥ 7గం॥ నుండి మ॥ 12 గం॥ వరకు.ఫోన్ : 77801 53291 [V- 786854]

PASSPORT MISSING
I, Noorie Banu Sutthi, W/o. Sutthi Anil Kumar, R/o. D.No.13-30-8/1, Dandu Bazar, MVD High School, Maharanipeta, Visakhapatnam - 530 002. I Have lost my Passport (No.E 7847084). The Said Original Passport was lost during House Renovation. If any body find please Contact : 97017 30358

■ టీవీ టెక్నీషియన్స్-4, జీ-8000/-, టీలీకాలర్స్ - 5, జీ - 10000/-, వార్డెన్స్ - 4, జీ - 8000/- + రూమ్ + భో, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ - 10, జీ-14000/-, డెలివరీ బాయ్స్ - 7, జీ-13000/- + Fuel కంప్యూటర్ ఆప॥-4, జీ-10000/- హౌస్ కీపింగ్ - 6, జీ - 9000/-, హోటల్ మేనేజర్స్ - 2, జీ-12000/-. శ్రీ జాబ్స్. ఫోన్ : 91333 67180 [V- 6457]

■ ప్రముఖ కంపెనీ ఆఫీస్‌లో పనిచేయుటకు స్టాఫ్ కావలెను. హౌస్ కీపింగ్ లేడీస్ - 20, MD దగ్గర PA లు - 10, లేడీ సెక్యూరిటీ గార్డ్స్ - 10. వివరాలకు సంప్ర : 70367 70256 [V- 11927]

■ ద్వారకానగర్ ప్రముఖ కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్‌లో వర్క్ చేయుటకు హార్డ్‌వేర్ ఇంజనీర్స్ - 2 No's, బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్స్ - 2 No's, ఆఫీసు బాయ్ - 1, అడ్మిన్ అసిస్టెంట్ -1, ఫోన్ : 78934 79798, 91009 11163 [V- 5649]

■ Priyanka's Vidyodaya High School, Near Neelamma Vepachettu, Vizag. Wanted Teachers : Nursery - UKG - Anglo Indian, 1st - 5th all Subjects, 6th - 10th Computers, Maths, Social, Science, English, Telugu, Hindi, Physics. Walk-in with CV. Cont : 91775 98989, 91779 09966 [V-9615]

■ వైజాగ్‌సిటీ, గాజువాకలోని మా ఎలక్ట్రానిక్స్ షోరూం నందు సేల్స్, కంప్యూటర్ ఆపరేటర్ కొరకు లేడీస్, మార్కెటింగ్‌కు 2 వీలర్ ఉన్న జంట్స్ కావలెను. శ్రీ పద్మజ డిజి టల్స్. ✆ 98497 93469, 81796 65659 [B-1239036]

■ సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్, డెలివరీ బాయ్స్, సూపర్‌వైజర్లు, కేరళ టీచర్లు కావలెను. బయోడేటా, ఫోటో వాట్సాప్ చేయండి. RSR వైజాగ్. ఫోన్: 77029 59468. [V-1509]

■ Wanted Technicians & Telecallers Salary: 8000/- + Incentives. System Operator with CRM Exp. Salary: 11000/- for IFB Franchise at MVP. Cont: 97019 98628, 80081 19307 [V-823760]

■ డాబాగార్డెన్ దగ్గర మొబైల్ షాపులో వర్క్ చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ (Male) కావలెను. సంప్ర : 93810 97971, 98664 19653 [V- 823772]

■ విశాఖపట్నం నందు లాడ్జి & రెస్టారెంట్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, క్యాషియర్, బిల్‌బాయ్స్, వెయిటర్స్ కావలెను. సంప్రదించండి. ఫోన్ : 0891-2520252 [V- 3117]

■ ప్రముఖ కార్పొరేట్ సంస్థ యందు పనిచేయుటకు మేనేజర్లు కావలెను. Housewifes, Rtd., VRS, Teachers కావలెను. M/F, F/P (Salary and Incentive). ఫోన్ : 83097 38469, 90326 00553 [V- 3129]

■ BHARTI Airtel Ltd నందు పనిచేయుటకు Team Leaders, Sales Promoters మరియు Sales Executives (స్త్రీ/పురుషులు) కావలెను. 91210 01188, 99490 11565. [V-6441]

■ Wanted Lady Teachers for VI to X Std. All Subject Teachers. Ayyappanagar, Muralinagar, VSP-07. Ph: 70935 13411. [V-2457]

■ హైదరాబాద్ లోని అప్తా హోంకేర్ లో వృద్ధులను చూసుకోవడానికి 21-45 వయసు గల M/F care-takers కావలెను. జీతం 18-20 వేలు. భోజనం, వసతి, ఇన్సూరెన్సు గలవు. కాంటాక్ట్ 9381848549 [G-2404]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520,89197 39694. [M-1233961]

■ సత్యం హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు /నర్సులు కావలెను. జీతం: 18000/- నుండి 30000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ఫోన్. 8019117633 / 6302532832. [HA-1401]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9160900024/ 9640400073 [HA-16]

■ ELEKTROTECH కంపెనీ యందు జాబ్ చేయుటకు 12 మంది M/F కావలెను. Qly: 10th, ఇంటర్, డిగ్రీ, B-Tech. Salary: 10,000/- to 18,000/- + Incentives. Ph: 6305333589 [HA-3679]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.